అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాప చేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట, జనవరి 24 : పట్టణంలో టీయూఎఫ్ఐడీసీ పెండింగ్ నిధులు రూ. 2.85 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. బసవేశ్వరచౌక్ నుంచి అయ్యప్ప ఎస్ మార్ట్ సూపర్ మార్కెట్ వరకు రూ. 30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం, ఎంఎల్ఏ చౌరస్తా నుంచి ఎల్లమ్మ కుంట వరకు రూ. 48.50 లక్షలతో సీసీ డ్రైన్ నిర్మాణం చేపట్టనున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్‌పాటిల్, వైస్ చైర్మన్ చింతాగోపాల్, ఇంద్రమోహన్ గౌడ్, విద్యాసాగర్‌రెడ్డి, చౌదరి ప్రకాశ్, కోడూరి అంజయ్య, సాతాని శ్రీశైలం, మోబిన్, వీరేశం, సత్యం తదితరులు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

సదాశివపేట పట్టణంలోని స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ నివాసంలో మున్సిపల్ కార్మికులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శుక్రవారం చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపల్ కార్మికులు జీతాలను రెట్టింపు చేశామని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులను పట్టించుకోవడంలేదని విమర్శించారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్‌పాటిల్, వైస్ చైర్మన్ చింతా గోపాల్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సదస్సులో మాట్లాడుతున్న సివిల్ జడ్జి సూరికృష్ణ

జహీరాబాద్, జనవరి 24 : చట్టాలపై విద్యార్థులందరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, మున్సిఫ్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి సూరికృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని మైనార్టీ బాలికల కళాశాలలో జహీరాబాద్ మండల లీగల్ సేల్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, న్యాయవాదులు విజయ్‌కుమార్, రుద్రయ్యస్వామి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, లీగల్ సర్వీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన డీఈవో

కల్హేర్, జనవరి 24 : కల్హేర్ మండల పరిధిలోని మార్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలలను జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలల్లో విద్యార్థులకు అందజేస్తున్న మధ్యహ్న భోజనం నాణ్యత, పదో తరగతి ప్రత్యేక తరగతులు, రికార్డులను పరిశీలించారు. ప్రాథమికోన్నత ప్రధానోపాధ్యాయులు దేవిసింగ్ విద్యార్థులకు బోధిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై పలు అంశాల పై చర్చించారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్, సీఆర్‌పీ శేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

పటాన్‌చెరు ఘటనలో బాధ్యులపై చర్యలు

పటాన్‌చెరులో మాట్లాడుతున్న ఐజీ సత్యనారాయణ

పటాన్‌చెరు జనవరి 24 : పటాన్‌చెరులో జాతీయ రహదారిపై నిరసనకు దిగటంతో పాటు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోకి నిరసనకారులు దూసుకెళ్లిన ఘటనకు బాధ్యులైన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం పటాన్‌చెరు పోలీస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ రూపేశ్‌తో కలిసి మాట్లాడారు. గురువారం పటాన్‌చెరులో చోటు చేసుకున్న ఘటనకు సంబంధించి కేసు నమోదు చేయటంతోపాటు సమగ్ర విచారణ జరుపుతున్నట్లు చెప్పారు. సంగారెడ్డి, జహీరాబాద్, పటాన్‌చెరు,సదాశివపేట ప్రాంతాల్లోని పారిశ్రామిక వాడల్లో నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. సంగారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడంతో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. సమావేశంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ వినాయక్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్హులకు కాకుండా కాంగ్రెస్ నాయకులకా.. ?

మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

అందోల్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

అందోల్, జనవరి 24 : అబద్దపు హామీలతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కూడా అదే అబద్దాల పునాదుల మీద ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నదని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. నాలుగు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన గ్రామ సభల పేరుతో సమావేశాలు పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. శుక్రవారం అందోల్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో పార్టీ శ్రేణులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శించారు. నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదని పార్టీ శ్రేణులు ధైర్యంగా గ్రామసభలకు వెళ్లి అర్హులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ జైపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రామాగౌడ్, మా జీ ఏఎంసీ చైర్మన్ నాగభూషణం, అందోల్, పుల్కల్ మండలాల అధ్యక్షులు లక్ష్మీకాంత్‌రెడ్డి, విజయ్‌కుమార్ నాయకులు వెంకటేశం, అనిల్‌రెడ్డి, మాణిక్‌రెడ్డి, వీరేశం, మోగులయ్య, సత్యం, మహేశ్‌యాదవ్, బీర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపూర్ ఘటనలో సీడీపీవో, అంగన్‌వాడీ టీచర్‌పై సస్పెన్షన్ వేటు

నారాయణఖేడ్, జనవరి 24: మండలం పరిధిలోని వెంకటపూర్ అంగన్‌వాడీ కేంద్రం పైకప్పు పెచ్చులూడి ఆరుగురు చిన్నారులకు గాయాలైన సంఘటనపై కలెక్టర్ వల్లూరి క్రాంతి తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఐసీడీఎస్ ఇన్‌చార్జి సీడీపీవో సుజాత, వెంకటాపూర్ అంగన్‌వాడీ టీచర్ అంబికకు వేటు వేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

CAUTION NOTICE

The General Public hereby informed that my client M/s ENVISION CAPITALS Registered Firm rep by its partners: **(1) MENDA V CHANDRA SEKHAR, (2) Kolipaka Venkata Subba Rao, (3) Shankar VVNG Yedla, (4) Smt. Prashanthi Polimetla, (5) Rajasekhar Kasinadhuni, (6) Venkata Sarath Babu, (7) P.Parthasareathi and (8) D.V.V. Nageswara Rao** having its office at Ruby 51, Praneeth Pranav County, Patelguda, Patancheru Ameenpur Mandal, Sangareddy District, Telangana-502 319 and my client is one of the absolute owners and peaceful possessors of all that the part and parcel of the Land in Sy.No. 66/A admeasuring 2420.00 Sq.Yds. or Ac. 0-20 gts. and in Sy.No. 66/AA admeasuring 2420.00 Sq.Yds. or Ac. 0-20 gts., total admeasuring Ac. 1.00 gts., situated at Wadakpally Village, Ameenpur Mandal, Sangareddy Distrct, Telangana State having purchased the same through a Registered Sale Deed: 39624/2019, Dated 11-09-2019 and as such M/s Elite Developers a Reg. Firm Rep. by its Partners **(1) NOOGURI PRAMOD KUMAR, (2) SMT. CHINTHALA PRATHIMA, (3) CHAGALLU NAGA RAJU and (4) SMT. CHAGALLU NAGA MALLESWARI** received all the original documents from our firm in respect of the above property. M/s Elite Developers a Reg. Firm Rep. by its Partners have agreed and accepted to develop the land on certain conditions in respect of the above said property only but it is not at all a bonafide developer and it is only want to create some civil litigation over the properties with that of previous owners and others and it has not commenced any kind of work in the site and also entering into various documents / agreements / MOU etc with third party purchasers to sell away its share even before laying of any construction work at site.

The above said M/s Elite Developers a Reg. Firm Rep. by its Partners is making hectic efforts to transfer its ownership rights / introduce new partner/retire existing partner to escape from liabilities/sell away the above said agricultural land to the third parties. In view of the above the general public is hereby cautioned that any transaction in respect of the above referred property with M/s Elite Developers a Reg. Firm Rep. by its Partners without consent of my client is illegal and would amount to fraud. Despite this notice, any person dealing with M/s Elite Developers a Reg. Firm Rep. by its Partners, they shall be doing so at their own risk and also liable for costs and consequences thereof.

G.SRINIVAS, Advocate
Off: # 631, Pent House, Surabhi Plaza, Vevekananda Nagar Colony, Kukatpally, Hyderabad, T.G-72, **Phone: 040-35518577 / 9848666497.**

వైద్య శిబిరం విజయవంతం

కంది, జనవరి 24 : మండల కేంద్రమైన కంది రైతు వేదికలో శుక్రవారం ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉన్నత భారత్ అభియాన్ కంది సెయింట్ ఫ్రాన్సిస్ కళాశాల ఫర్ ఉమెన్ బేగంపేట్ ఆధ్వర్యంలో శిబిరాన్ని నిర్వహించి వైద్య సేవలు అందించారు. ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. ఉన్నత్ భారత్ అభియాన్ కో-ఆర్డినేటర్ రూపాలి, వైద్యులు, తాండ వాసులు పాల్గొన్నారు.

సదాశివపేట : 16వ వార్డులో ధరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

జహీరాబాద్: డప్పూర్ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

హత్నూర: శేర్‌ఖాన్‌పల్లి గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

చివరిరోజూ..గరంగరం

రాయికోడ్ : సింగితంలో గ్రామ సభలో అధికారులకు నిలదీస్తున్న గ్రామ ప్రజలు

సంగారెడ్డి జనవరి 24(నమస్తే తెలంగాణ) : ప్రజల నిరసనలు, నిలదీతల మధ్య జిల్లాలో గ్రామసభలు ముగిశాయి. జిల్లాలో మంగళవారం ప్రారంభమైన గ్రామసభలు శుక్రవారం ముగిశాయి. గ్రామసభలు ప్రారంభమైన రోజు నుంచి ప్రజలు ప్రభుత్వ పథకాలు అర్హులకు ఇవ్వడంలేదని అధికారులను నిలదీయటంతోపాటు నిరసనలకు దిగారు. చాలా చోట్ల గొడవలు చోటు చేసుకున్నాయి. శుక్రవారం జిల్లాలో గ్రామసభలు ముగిశాయి. చివరిరోజు జిల్లాలోని 114 పంచాయతీలు, 41 మున్సిపల్‌వార్డుల్లో గ్రామసభలు నిర్వహించారు. సదాశివపేట పట్టణంలోని 16,24 వార్డుల్లో నిర్వహించిన వార్డు సభల్లో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాపాలన సాగటంలేదని ప్రజావ్యతిరేక పాలన సాగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అయితే కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అమలు చేయటం లేదన్నారు. అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు, ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రైతుభరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామసభల్లో 2950 మంది రేషన్‌కార్డులు, 4342 మంది ఇందిరమ్మ ఇండ్లు, 612 మంది రైతుభరోసా, 1379 మంది ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వార్డు సభల్లో 6035 మంది రేషన్‌కార్డులు, 2839 మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు.

గ్రామాల్లో కొనసాగిన నిలదీతలు, నిరసనలు

ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ వర్తింప జేయాలంటూ జిల్లాలోని పలుగ్రామసభల్లో ప్రజలు అధికారులను నిలదీశారు. రాయికోడ్ మండలం సింగీతం, ఇసునూరు, సీరూర్ గ్రామసభల్లో పాల్గొన్న రైతులు రైతుభరోసా, రూ.2 లక్షల రుణమాఫీ కోసం అధికారులను నిలదీశారు. మునిపల్లి మండలం పెద్దగోపులారం గ్రామంలో కొత్తరేషన్‌కార్డుల కోసం ప్రజలు అధికారులను నిలదీశారు. గ్రామంలో అర్హులకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు రాలేదని ఆర్డీవోను నిలదీశారు. బీఆర్ఎస్ నాయకులు సైతం ప్రజల పక్షాన అధికారులను ప్రశ్నించారు. హత్నూర మండలం దౌల్తాబాద్, శేర్‌ఖాన్‌పల్లి, కొన్యాల, పల్పనూరు,చిక్‌మద్దూరు గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ప్రజలు ప్రభుత్వ పథకాలు అర్హులకు ఇవ్వలేదని, కొత్తరేషన్ కార్డులు ఇవ్వటంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నారాయణఖేడ్ మండలం సిర్గాపూర్‌లో నిర్వహించిన గ్రామసభలో ప్రజలు కొత్తరేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలని అధికారులను నిలదీశారు. కల్హేర్ గ్రామసభలో పాల్గొన్న రైతులు రైతుభరోసా, రుణమాఫీ డబ్బులు ఎప్పుడు ఇస్తారని అధికారులను ప్రశ్నించారు. ఝరాసంగం మండలం వనంపల్లి, బిడకన్నె గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు, కొత్తరేషన్ కార్డులు అర్హులకు ఇవ్వాలని అధికారులను నిలదీశారు. రామచంద్రాపురం మండలం తెల్లాపూర్, నాగులపల్లిలో జరిగిన గ్రామసభల్లో ప్రజలు ప్రభుత్వ పథకాల కోసం ఎన్ని మార్లు దరఖాస్తులు చేసుకోవాలని అధికారుల ఎదుట ఆగ్రహం వ్యక్తం చేశారు. కందిలో నిర్వహించిన గ్రామసభకు హాజరైన మహ్మద్ అనే వ్యక్తి తనకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వలేదని అగ్రహం వ్యక్తం చేస్తూ పక్కనే ఉన్న సెల్‌టవర్ ఎక్కేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.

- పథకాల కోసం అధికారులను నిలదీసిన జనం
- కందిలో సెల్‌టవర్ ఎక్కేందుకు యత్నించిన వ్యక్తి
- సదాశివపేటలో వార్డు సభలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

రామచంద్రాపురం : ఇంకెన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలంటూ.. తెల్లాపూర్ ఎంవిజీ గ్రామసభలో ప్రజా ఆగ్రహం

కోహీర్ : పీచెర్యాగడిలో నిర్వహిస్తున్న గ్రామసభ



ఝరాసంగం : వనంపల్లి గ్రామసభలో అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజలు

సిర్గాపూర్‌లో అధికారులను నిలదీస్తున్న ప్రజలు, నాయకులు

మునిపల్లి : పెద్దగోపులారంలో సంగారెడ్డి ఆర్డీవోను నిలదీస్తున్న స్థానిక ప్రజలు

జిన్నారం (బొల్లారం) : మున్సిపాలిటీ పరిధిలో అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజలు

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

కలెక్టర్ వల్లూరి క్రాంతి

గంతపల్లిలో గ్రామ సభలను పరిశీలిస్తున్న కలెక్టర్ వల్లూరి క్రాంతి

కొండాపూర్, జనవరి 24: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేయడం కోసమే గ్రామ సభలు నిర్వహిస్తున్నమని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. శుక్రవారం కొండాపూర్ మడంలోని గంతపల్లి జరిగిన గ్రామ సభకు కలెక్టర్ హాజరయ్యారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. గ్రామ సభలు దరఖాస్తు చేసుకోని వారు మండల కార్యలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రలలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గ్రామ సభలు శుక్రవారంతో ముగిశాయని టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల పేర్కొన్నారు. మండలంలోని గొల్లపల్లిలో గ్రామ సభలో ఆమె పాల్గొన్నారు. కొండాపూర్ తహసీల్దార్ అనిత, ఎంపీడీవో శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, ఆత్మకమిటీ చైర్మన్ ప్రభు, సొసైటి చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, ఆర్ఐ మహదేవ్, నాయకులు అనంత్‌రెడ్డి పాల్గొన్నారు.

అమృత్‌ఠకానికి శంకుస్థాపన

నారాయణఖేడ్, జనవరి 24 : నారాయణఖేడ్ పట్టణ తాగునీటి అవసరాల కోసం శుక్రవారం నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో అమృత్ 2.0 పథకాన్ని కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే సంజీపరెడ్డిలు ప్రారంభిచారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ వల్లూరి క్రాంతి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళశాలను సందర్శించి, ఓటర్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు వేసిన ముగ్గులను పరిశీలించారు.

బీఆర్ఎస్ హయాంలోనే విద్యాభివృద్ధి

మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, జనవరి 24: 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో విద్యాపరంగా నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో నియోజకవర్గంలో ఊహించని రీతిలో విద్యాభివృద్ధి జరిగిందని నారాయణఖేడ్ మాజీ మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్‌లోని నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వెంకటపూర్ లో అంగన్‌వాడీ కేంద్రం పెచ్చులూడి చిన్నారులు గాయపడిన సంఘటనపై స్పందించిన భూపాల్‌రెడ్డి సదరు భవనం గత కాంగ్రెస్ హయాంలో నాయకులు నిర్మించేదేనన్నారు. సమావేశంలో మాజీ మండలాధ్యక్షుడు పరమేశ్, పటణాధ్యక్షుడు నగేశ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ హహీర్ పరుశురామ్, నాయకులు సంగప్ప, మల్‌గొండ, వెంకటేశం, సాల్మాన్, రాజు, ప్రశాంత్ పాల్గొన్నారు.

సంక్షేమపథకాలపై ఎంపీ, ఎమ్మెల్యేలను నిలదీసిన గ్రామస్తులు

కంగ్టి, జనవరి 24 : ఆరుగ్యారెంటీలు అర్హులైన వారికి అందడంలేదని కంగ్టిలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో ప్రజలు నిలదీయడంతో అక్కడి పరిస్థితులు రసాభసాగా మారాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఎంపీ సురేశ్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డిలకు చేదు అనుభవం ఎదురైంది. అక్కడే ఉన్న బీఆర్ఎస్ నాయకుడు కృష్ణ ముదిరాజ్ సంక్షేమపథకాలపై ప్రశ్నించడంతో ఎంపీ, ఎమ్మెల్యేలు వెనుదిరగక తప్పలేదు. చాలామంది పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు రాలేదని వీటినే అధికారులు, ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తే దాబయిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. దీంతో స్థానిక బీఆర్ఎస్ నాయకుడు కృష్ణముదిరాజ్‌ను పోలీసులు అరెస్ట్‌చేసి స్టేషన్‌కు తరలించారు.

సభలో ప్రశ్నిస్తున్నగ్రామస్తులు

రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

సమావేశంలో మాట్లాడుతున్న జహీరాబాద్ ఆర్టీవో వెంకటయ్య

జహీరాబాద్, జనవరి 24 : రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చని జహీరాబాద్ ఆర్టీవో వెంటకయ్య అన్నారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా డ్రైవర్స్ డే సందర్భంగా స్థానిక డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు, సిబ్బందికి రోడ్డు ప్రమాదాల నివారణకు పాటించాల్సిన నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు మీద వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా ప్రయాణికులను ఎక్కించుకునేటప్పుడు రోడ్డు మార్జిన్‌లో నిలపాలన్నారు. మద్యం తాగి అసలు వాహనాలను నడపవద్దని సూచించారు. ఆనంతరం ఆర్టీసీ డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో కండక్టర్లు, డ్రైవర్లు తదితరులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. జహీరాబాద్ పట్టణ ఎస్సై కాశీనాథ్, ఆర్టీసీ డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్, ఎఎంటీ ప్రవీణ్‌కుమార్, ఎఈఏం తిరుమలేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

కబ్జా చెర నుంచి భూములను రక్షించాలి

గుమ్మడిదల, జనవరి 24 : కబ్జాకు గురైతున్న కస్టోడియన్ భూములను రక్షించాలని సీపీఐ నాయకులు తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మాపూర్ కస్టోడియన్ భూములు కబ్జాకు గురైతున్నాయని సీపీఐ మెదక్ జిల్లా సెక్రెటరీ టీఎం, ఖాలిక్ తహసీల్దార్ గంగాభవానీకి వివరించారు. లక్ష్మాపూర్‌లోని ఒకటి నుంచి 59 సర్వే నంబర్ భూముల్లో 1070 ఎకరాల కస్టోడియన్ భూములు ఉన్నాయని తెలిపారు. ఇందులో గతంలో సంగారెడ్డిజిల్లా జాయింట్ కలెక్టర్ సర్వే చేయించి మూడువందల ఎకరాలు కబ్జాకు గురైనట్లు నివేదికను తయారు చేసినట్లు గుర్తు చేశారు. లక్ష్మాపూర్ గ్రామంలో కేవలం 20 కుటుంబాలే ఉన్నాయని మిగిలిన వారు, ఇతర ప్రాంతాలకు చెందిన వారే ఈ భూముల్లో కబ్జా చేసినట్లు వివరించారు. ఈ భూములను రక్షించాలని శుక్రవారం తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేసినట్లు సీపీఐ నాయకుడు ఖాలిక్ తెలిపారు. నాయకులు ఉన్నారు.

నేటి నుంచి సంగారెడ్డిలో సీపీఎం రాష్ట్ర మహాసభలు

సంగారెడ్డి జనవరి 24(నమస్తే తెలంగాణ) : సీపీఎం రాష్ట్ర మహాసభలు సంగారెడ్డిలో శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. సీపీఎం రాష్ట్ర మహాసభలు ఈనెల 28వ తేదీ వరకు కొనసాగనున్నాయి. రాష్ట్ర మహాసభల్లో ప్రారంభం సందర్భంగా శనివారం సంగారెడ్డి పట్టణంలో సీపీఎం భారీ బహిరంగసభను నిర్వహించనున్నది. బహిరంగసభకు సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకారత్, బీవీ రాఘవులు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరుకానున్నారు. 26,27,28 తేదీల్లో సీపీఎం ప్రతినిధుల సభలు జరగనున్నాయి. 33 జిల్లాలకు చెందిన 700 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. సీపీఎం రాష్ట్ర మహాసభల కోసం జిల్లా నాయకత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మహాసభల నేపథ్యంలో సంగారెడ్డి పట్టణాన్ని ఎర్రజెండాలతో ముస్తాబు చేశారు.

అవగాహన ర్యాలీ

గుమ్మడిదల, జనవరి 24 : జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం అవగాహన ర్యాలీ చేపట్టారు. యువజన సంఘాల నాయకులు ఇటుక బట్టిల్లో ఒడిశా కార్మికులకు, వారి చిన్నారులకు బేటీ బచావో.. బేటీ పడావోపై అవగాహన కల్పించారు.

నిందితుల రిమాండ్

రాయికోడ్,జనవరి 24 : పాత కక్షలు మనుస్సులో పెటుకొని హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తులను రిమాండ్ చేసిన ఘటన రాయికోడ్‌లో చోటుచేసుకుంది. శుక్రవారం రాయికోడ్ పోలీస్ స్టేషన్‌లో నిందితులను చూపుతూ జహీరాబాద్ రూరల్ సీఐ హనుమంతు వివరాలు తెలిపారు. ఈ నెల 22న రాయికోడ్‌కు చెందిన శామెల్‌పై ఏసురత్నం, భార్య మర్తమ్మ, కొడుకు నవరత్నం సామేల్‌పై దాడి చేశారు. బాధితుడి సోదరుడు ఫిర్యాదు మేరకు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

ముగిసిన వాలీబాల్ టోర్నీ

కోహీర్, జనవరి 24 : కోహీర్ పట్టణంలోని మెథడిస్ట్ చర్చి ఆవరణలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నీ శుక్రవారం ముగిసింది. పోటీల్లో 14 జట్లు పాల్గొనగా, సంగారెడ్డి జట్టు మొదటి స్థానం సాధించింది. విజేతకు డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, సీఐ శివలింగం బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై గోపతి సతీశ్‌వర్మ, సందీప్, నిరంజన్, క్రీడాకారులు ఉన్నారు.

శిలాఫలకం దిమ్మె ధ్వంసం

సిర్గాపూర్, జనవరి 24 : మండలంలోని కిషన్‌నాయక్‌తండా చౌరస్తా వద్ద గతంలో ఏర్పాటు చేసి అభివృద్ధి పనుల శిలాఫలకం దిమ్మె ధ్వంసమైంది. కిషన్‌నాయక్‌తండా నుంచి పాట్‌పల్లి గ్రామం వరకు ఫార్మేషన్, బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.4,37 కోట్లు మంజూరు చేసి 2022 జూలై నెలలో అప్పటి మంత్రి హరీశ్‌రావుతో, ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ మేరకు ఆశిలాఫలకం దిమ్మెను ఏర్పాటు చేశారు. ఈ దిమ్మె ధ్వంసం కావడంతో అనుమానం వ్యక్తమవుతుంది. అయితే జేసీబీ యంత్రం ఢీ కొనడంతో దిమ్మె కూలి నేలమట్టమైందని స్థానికులు తెలిపారు.

కారు, బైక్‌ఢీ ..

హత్నూర, జనవరి 24 : కారు, బైక్ ఢీకొన్న సంఘటనలో బైక్ పూర్తిగా కాలిబూడిదైన ఘటన హత్నూర మండలం పల్పనూర్ శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బోర్పట్ల గ్రామానికి చెందిన కాసాల చిరంజీవి తన ద్విచక్రవాహనంలో పెట్రోల్ నింపుకొనేందుకు పల్పనూర్ శివారులోని పెట్రోల్‌